BOOK POST- PRINTED MATTER
Postal Regd.No. VSP-142/2009-2011

★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

# క్రైస్తవనాడు

ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

CHRISTAVANAADU
Telugu Fortnightly
e-mail: christavanaadu1@yahoo.co.in

Head Office : D.No. 3-178, 5th Lane,
ADARSH NAGAR, VISAKHAPATNAM-530 040

RNI APTEL /2006/17980

Published from VISAKHAPATNAM | సంపుటి : 4 | సంచిక : 17 | ఎడిటర్ : వై.కనకరాజు | 2010 మే 1-15 | పేజీలు : 8 | వెల : 5/-

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ ఈమాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు




★ **సర్వోన్నతుడగు దేవుడు మానవుల రాజ్యముపైన అధికారియైయున్నాడనియు, తానెవనికి దానినను గ్రహింప నిశ్చయించునో వానికి అనుగ్రహించుననియు నీవు తెలిసికొనువరకు.....**

ప్రియులారా! ప్రపంచవ్యాప్తంగా ఆయా సమయాలను బట్టి పరిపాలకులను ఎన్నుకొనుటకు ఎన్నికలు నిర్వహించు ప్రక్రియ మనకు తెలిసిందే! ఎన్నికలప్పుడు ప్రజల నెత్తిన ఎన్నెన్ని వాగ్దానాలు కుమ్మరించబడాయో మనకు తెలియంది కాదు. అసాధ్యమైనవి కూడా అనుకోని పరిస్థితు లలో చేస్తామని చెప్పా వరాలు ఇచ్చేస్తుంటారు. ఏదైతేనేం ఎలాగోలా ఎన్నికలు ముగిసి ఒకరు గెలుపొందుతారు. అలా గెలిచిన వారిలో కొందరు తమ తరము వారికి మంచి చేసిన వారున్నారు. మరి కొందరు తమ సొంతవారిని బాగుచేసుకొనేవారుండవచ్చు. ఇంకొందరు ఎవరికి ఏమీ చేయక తమ కుటుంబాన్నే చూసుకుంటారనే పేరు పొందిన వారిగా, అలా ప్రసిద్ధి చెందినవారిగా కనబడతారు. ఎవరెలావున్నా, ఎవరేమనుకున్నా ఎన్నికైనవారు దేవుని చిత్తప్రకారమే ఎన్నికైనారని బైబిలు చదువు వారు సులువుగా ఆకళింపు చేసుకోగలరు. దేవునికి సర్వసృష్టి పైనను అధికారముందంటే ఆస్తికులకు (దేవుని నమ్మువారు) ఎటువంటి ఆక్షేపణ ఉండదు. దేవుడే మానవుల రాజ్యంపైన అధికారని, ఆయన ఎవనికి ఇస్తే వారికే అధికారం ఉంటుందని పైనున్న లేఖనభాగం స్పష్టం చేస్తుంది. దేవుడే అలా ఏర్పాటుచేస్తే కొందరు నాయకులు అక్రమాలకు పాల్పడుదురెందుకని అనుమానం రావడం సహజం. ఎన్నికలప్పుడు వారు గెలవక ముందు హృదయంలో ప్రజలపట్ల ఎంతో కొంతశాతం యదార్థత కలిగివుంటారు. ప్రజలకేమైనా చేయాలి అనే మంచి ఆలోచనలే కలిగి వుంటారనే విషయం సత్యదూరం కాదు. ప్రచారం మొదలుపెట్టినప్పటి నుండి గెలుచువరకు అందరిని కలుపుకుంటూ పోతారు. అందరివాడనని ప్రకటించుకుంటారు. గెలిచిన తరువాత వారిలో గల మిగిలిన శాతం మంచి చేద్దామన్న ఆ కొంత శాతాన్ని అనిచివేస్తుండుట అనేకుల్లో చూడగలుగుతున్నాం లేక వింటున్నాం. అప్పుడే వారి అసలు స్వరూపాలు బయలుపడ్తాయి. దేవునికి ఇవన్నియును తెలియును. ఆయన అంతరంగములనెరిగినవాడు. వీరు అలాంటివారని తెలిసినా దేవుడు ఎందుకు వారిని గెలిపించారు అన్న సందేహం రావచ్చు.

*2లో...*

## మండుతున్న ఎండలు!

- ❑ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి
- ❑ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి
- ❑ రాష్ట్రంలో పెరుగుతున్న నీటి ఎద్దడి
- ❑ ఎండిపోతున్న జలశయాలు
- ❑ నీటికై కిలోమీటర్ల దూరం ప్రజల ప్రయాణం
- ❑ రాష్ట్రవ్యాప్తంగా నమోదౌతున్న మరణాలు
- ❑ ప్రత్నమ్నాయ పనుల్లో ప్రభుత్వం
- ❑ ఇదీ ఈ ఎండాకాలంలో రాష్ట్రం పరిస్థితి

ఈ సంవత్సరం రుతుపవణాలు సకాలంలో వస్తున్నాయన్న ప్రకటన ప్రజలకు కొంత చల్లదానాన్ని ఇచ్చింది.

★ **రుతువుల ప్రకారము వర్షము కురిపించెదను, దీవెనకరమగు వర్షములు కురియును.**

*బైబిలు ద్వారా పై వాక్యం దేవుడు మనకు తెలియజేసిన తన వాగ్దానము.కాబట్టి సకాలంలో ఋతుపవణాలు రాష్ట్రంలో ప్రవేశించి వర్షాలతో రాష్ట్రాన్ని సుభిక్షం చేయాలని మన ప్రార్థనల్లో గుర్తుచేసుకుందాం. దేవుడు మన మనవి వినును గాక -ఆమెన్.*

*-క్రైస్తవనాడు*



## వైయస్ హెలికాప్టర్ దుర్ఘటనపై సిబిఐ నివేదిక


- ❑ ప్రమాదవసాత్తు జరిగిందని తేల్చింది
- ❑ ప్రతికూల వాతావరణం దృష్ట్యా పైలట్లు సరైన నిర్ణయం తీసుకుని ఉంటే ప్రమాదాన్ని నివారించేవారని వ్యాఖ్య.
- ❑ మరణంపై మిస్టరీ ఇక ముగిసినట్లేనా

## బ్రిటన్‌లో సరికొత్త రాజకీయ శకం

*70* ఏళ్ల చరిత్రలో తొలిసారిగా సంకీర్ణ ప్రభుత్వం బ్రిటన్‌లో ఏర్పాటైంది. టోరీలుగా వ్యవహరించే కన్జర్వేటివ్ పార్టీ నేత డేవిడ్ కామెరాన్ ప్రధానమంత్రిగా పగ్గాలు చేపట్టారు. లిబరల్ డెమోక్రాట్ల సాయంతో ఆయన 13 ఏళ్ల లేబర్ పార్టీ పాలనకు తెరదించారు. కొత్త సంకీర్ణ ప్రభుత్వ ఏర్పాటుకు మార్కెట్లూ సానుకూలంగానే స్పందించాయి. జీడీపీలో 11 శాతంపైగా కొనసాగుతున్న బడ్జెట్ లోటును సగానికిపైగా తగ్గించాలనేది సంకీర్ణ లక్ష్యంగా తెలుస్తోంది. సంకీర్ణ భాగస్వామి నిక్‌క్లెగ్‌తో కలిసి కొత్త ప్రధాని కామెరాన్ పత్రికా సమావేశంలో మట్లాడుతూ... ఈ సంకీర్ణం ఐదేళ్ల కోసం కుదిరిన ఒప్పందం. దేశ సుదీర్ఘ ప్రయోజనాల్ని దృష్టిలో ఉంచుకుని మేం నిర్ణయాలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## వరంగల్‌లో జగన్ ఓదార్పుయాత్ర!

- ❑ అడ్డుకుంటామంటున్న తెదేపాలో ఓ వర్గం. అడ్డుకోవడం తగదన్న హరికృష్ణ
- ❑ ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నాం కాంగ్రెస్‌లో ఓ వర్గం



గతంలో జరిగిన వైయస్ జగన్ ఓదార్పుయాత్రకు అనూహ్య ప్రజాస్పందన కన్పించింది. శ్రీకాకుళంలోను తరువాత తెలంగాణా ప్రాంతమైన వరంగల్‌లోను జరుగుతుంది. ఇప్పటికే దివంగత ముఖ్యమంత్రి వైయస్ఆర్ మృతిని తట్టుకోలేక మరణించిన అనేక కుటుంబాలను కలిసి నేనున్నానని భరోసా ఇచ్చారు. ఈ యాత్రలో వారిని ఆర్థికంగాను బలపరుస్తున్నట్లు తెలుస్తోంది. అందువల్ల యాత్రను అడ్డుకోవద్దని కాంగ్రెస్ ఓ వర్గం చెబుతుంది. వరంగల్‌లో కూడా అనేక ప్రాంతాల్లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలను అవిష్కరించనున్నారు. అన్ని చోట్లా ప్రజలు ఆధరిస్తుండటంతో యువనేత ఎంతో ఆనందిస్తున్నారు. తన తండ్రిపై ప్రజలకున్న నమ్మకాన్ని నిలబెడతానని భరోసాను ఇస్తున్నారు. ఈ లుకలుకలమధ్య జగన్ యాత్ర ఎలా సాగనుందో... చూడాలి మరి!

## రాష్ట్రంలో 7 పాస్‌పోర్ట్ కేంద్రాలు

<u>*హైద్రాబాద్ (ఆన్‌లైన్) :*</u> పాస్‌పోర్ట్ సేవా ప్రాజెక్టు (పీఎస్పీ) కింద మన రాష్ట్రానికి 7 పాస్‌పోర్టు సేవా కేంద్రాలు (పీఎస్కేలు) మంజూరయ్యాయి. ఈ మేరకు విదేశాంగ మంత్రి ఎస్ఎం కృష్ణ నుంచి సీఎం రోశయ్యకు ఒక లేఖ అందింది. పాస్ పోర్టులకు పెరిగిపోతున్న డిమాండ్‌ను తట్టుకునేందుకు అదనపు సౌకర్యాలు కల్పించాలని రోశయ్య చేసిన విజ్ఞాప్తి మేరకు కేంద్రం ఈ అదనపు పీఎస్కేలను మంజూరు చేసింది. హైద్రాబాద్‌లో 3, విజయవాడ, నిజామాబాద్, తిరుపతి, విశాఖపట్నంలో ఒక్కొక్కటి చొప్పున ఈ పీఎస్కేలను ఏర్పాటు చేస్తారు. ఈ పీఎస్కేలతో హైద్రాబాద్, విశాఖపట్నంలలోని ప్రాంతీయ పాస్‌పోర్టు కార్యాలయాల వద్ద రద్దీ తగ్గుతుందని భావిస్తున్నారు.

★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము




(మొదటి పేజీ తరువాయి..)

దేవునికి అందరూ పిల్లలే గనుక ప్రేమ చూపుచూ వారు మారాలని, మారి మిగిలిన తన పిల్లలందరికి మేలు చేయాలని ఆశించుట దేవుని సర్వోన్నతత్వానికి ఎంతైనా తగును. ఆ విధంగా అందరిలోనూ తన నామానికి మహిమ తెచ్చుకోవాలని దేవుని కోరిక. ఆ కోరిక తీరాలంటే క్రైస్తవులు పై విషయాలను గమనించి వాటిని ఉపమానాలుగా తీసుకొని దేవుని వాక్యంతో లోకానికి బోధించాలి. బోధ విన్నవారికి అందున్న యదార్థతను గమనించి సర్వోన్నతుడైన దేవుని మహిమ పరచాలి. ఈ లోకంలో దేవుడు కోరేదిదే! ఎందుకంటే లోకానికి చెడు చేస్తున్న పాలకులనైనా, దుష్టులనైనా దేవుడు వెంటనే చావాలని కోరరు. ఈ లోకంలోనే శరీరధారులైన మనుష్యుల్లోనే చెడిపోతున్న తమ పిల్లలను చంపే నైజం కనబడదు. బాగు చేయుటకు ప్రయత్నిస్తూనే ఉంటారు. చెడిపోయి దుష్టత్వాన్ని తామైనా లేక మిగిలిన వారు తట్టుకోలేనంత పరిస్థితి వచ్చినప్పుడు మాత్రమే తమ పిల్లల్ని తామే చంపే తల్లిదండ్రులను గూర్చి పత్రికల్లోను, మీడియాలోను అప్పుడప్పుడు చూస్తుంటాం. శరీరధారులైన మనుష్యులోనే ఇట్టి విధమైన ప్రవర్తన కనబడగా ఆత్మయైన దేవునిలో ప్రవర్తన మరెంతో సర్వోన్నతంగా కన్పడుతుందన్నది నమ్మాలి. కాబట్టే అట్టి దైవ వ్యతిరేకమైన ప్రవర్తన కలవారు మార్పు చెందుటకు దేవుడు ఎంతో అవకాశం ఇస్తాడు.ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న వారెందరో కూడా చరిత్రలో గలరు.

వచ్చే సంచికలో...

# త్రియేక దేవుని ఆరాధనా సన్నిధి
## సంపూర్ణ రాత్రి ప్రార్థన

***మే 1, కురుపాం, విజయనగరం జిల్లా :*** స్థానిక త్రియేక దేవుని ఆరాధనా సన్నిధిలో సంపూర్ణ రాత్రి ప్రార్థన జరిగింది. సంఘకాపరి కొర్నేలియస్ కుటుంబంతో పాటు సంఘస్థులు పరిసర ప్రాంత విశ్వాసులు, అనేకులు పాల్గొన్నారు. ప్రార్థనలో వాక్యం చెప్పేందుకు మన క్రైస్తవనాడు ఎడిటర్ వై.కె.రాజు ఆహ్వానించబడ్డారు. పాస్టర్ కొర్నేలియస్ సంఘస్థులను తెల్లవార్లు ప్రార్థనలో నడిపిన విధానం అట్టివారెందరో అనుసరించదగినది. ప్రార్థనలో పాల్గొనని విశ్వాసులను ఆయన గద్దించిన విధానం ఎన్న దగినదే. కుటుంబం కూడా వాక్యంలోనూ, ప్రార్థనలోనూ, సేవలోనూ ఎదుగుతున్నారు. సంఘస్థులను గద్దించుటలో ప్రేమ కన్పడుతుందని సంఘస్థులే పాస్టర్ కొర్నేలియస్‌ను గురించి సాక్ష్యమిచ్చారు.









**MASTER'S COLLEGE OF THEOLOGY (MCT)**
**(A Theological Institute of Vision Natives)**
***Affiliated to Senate of Serampore College (SSC)***

Master's College of Theology (MCT), offers Theological Education under the ministry of *Vision Natives.* MCT trains nationals, as Godly and Dynamic leaders to serve their nation. Medium of instruction is English. Courses begin in the third week of June every year. Dedicated men and women above 18 years may apply. Filled in applications are to reach by 15th May.

COURSES OFFERED

| | | | |
|---|---|---|---|
| Bachelor of Divinity (B.D.) | SSC Degree | 4 Years | Degree Passed from any Recognised University |
| Bachelor of Divinity (B. D) | SSC Degree | 5 Years | XII / Inter Passed (OR) Equivalent |
| Certificate of Theology (C.TH) | MCT Diploma | 2 Years | X Passed |
| Pre-Theology | MCT Certificate | 1 Year | X Passed |

For Application & Prospectus send Rs. 100/- M.O. or Demand Draft in favour of :

Master's College of Theology
Plot No 5-7, Kommadi Road, Madhurawada, Visakhapatnam-530 041, Andhra Pradesh, South India
Phone No : 0891- 2739803 & 2526342 ; e- mail : mctvizag@sify.com



ఆత్మాహుతులా?
ఆత్మరక్షకులా?
సంచలనాత్మక ఐక్య క్రైస్తవ మహా సభలు
అందరూ ఆహ్వానితులే



ప్రపంచ ఏకైక మేగ్నిఫిషియంట్ ఛాలెంజింగ్ డైనమిక్ ప్రసంగీకులు
దైవజ్ఞాని, ఆత్మజ్ఞాని, జయశాలి,
పి.డి. సుందరరావు గారు
డా॥ లాజరస్ ప్రసన్నబాబు, డా॥ యం. జాన్‌సన్ విక్టర్
బ్రదర్ పి. సునీల్‌కుమార్

స్థలం
ఆదర్శగ్రౌండ్, పాతగాజువాక
ఎగ్జిబిషన్ గ్రౌండ్ వెనుక, ఉడాకోలని.

2010
మే 21-25 వరకు

కన్వీనర్స్: బి. సుధాకర్ (9989720546)
టి.కరుణాకర్ (9032885771)

వివరాలకు
9989899777
9581657710
9000909192

ప్రత్యేక ఆకర్షణ...
వెండితెరపై చూడండి

ఆహ్వానించువారు : బైబిల్ ఓపెన్ యూనివర్శిటీ విద్యార్థులు



యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**SAHITHI CERAMICS**

ALL WALL & FLOOR TILES



SANITARY WARE

#48-1-22/2, Srinagar, Near Ramatalkies, Visakhapatnam-16
Phone : 0891-6455880, Mobile : 92 91 49 18 15


**క్రైస్తవనాడు లో ప్రకటన ధరలు**
వివరాలు సంపూర్ణంగా తెల్సుకొనేందుకు సంప్రదించండి!

| B&W | FULL PAGE | HALF PAGE | QTR. PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 4,500/- | 2,250/- |
| CENTRE PAGES | 5,000/- | 2,500/- | 1,250/- |
| REAR PAGE | 8,000/- | 4,000/- | 2,000/- |

| COLOUR | FULL PAGE | HALF PAGE | QUATER PAGE |
|---|---|---|---|
| FRONT PAGE | ***** | 9,000/- | 4,500/- |
| CENTRE PAGES | 8,000/- | 4,000/- | 2,000/- |
| REAR PAGE | 16,000/- | 8,000/- | 4,000/- |

ఫోన్స్ : 9346960601, 9490266640, 9292006116


Syam Thota (TSR) యెహోవాయందు నమ్మకముంచువాడు వర్థిల్లును-బైబిల్

**Sahithi Jewellers**

BODWIN COMPLEX, SHOP NO. : 6
D.NO. : 25-8-270, NEAR READING ROOM,
VISAKHAPATNAM -530 001
Phone : 0891-6588102, Mobile : 8019465576

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 4 సంచిక : 17 1 -15 మే , 2010

☆ ☆ ☆

# వివాహం అన్ని విషయములలో ఘనమైనది

వైవాహిక జీవితంలో మమ్మల్ని 27వ ఏట ప్రవేశపెట్టిన దేవునికి స్తోత్రము. క్రీస్తుని ఎరుగుతూ క్రీస్తులో వైవాహిక జీవితంలో 12వ ఏట ప్రవేశించాం. క్రీ.శ. 1998లో నా పెండ్లి రోజైన మే 10 మరుసటి రోజే ఈ లోకంలో నా తండ్రి మరణించారు. అటువంటి స్థితిలో నన్ను పరలోకపు తండ్రి ఆకర్షించారు. క్రీస్తు యొద్దకు నడిపించారు. అప్పటినుండి వారే మా జీవితాలను నడుపుతూ లోకంలో మాకో స్థానం కల్పించారు. మమ్మునుబట్టి యేసుక్రీస్తునందు మా ప్రవర్తనను బట్టి తద్వారా వచ్చే సాక్ష్యాన్నిబట్టి మా కుటుంబాల్లోనే కాక స్నేహితుల్లోనూ, ఒకప్పుడు నా దగ్గర పనిచేసే వారిలోనూ క్రీస్తును నమ్మిన వారున్నారు.ఇది దేవుడు మా కుటుంబానికిచ్చిన ధన్యత. ఈ లోకపు తండ్రి గతించిన రెండు నెలల తర్వాత అనగా 1998 జూలై 19 ఆదివారం. మా పెద్దబాబు వై.ఎల్. రవిరాజు జన్మదినం నుండి పరలోకపు తండ్రిని, యేసుక్రీస్తుని గురించి ఎరిగే అవకాశం లభించింది. అప్పటివరకు క్రీస్తుని ఎరుగని కుటుంబం మాది. నేను క్రీస్తు యొద్దకు ఎందుకు నడిపంపబడ్డానో అలా ఎందుకు జరిగిందో నాకే తెలియదు. అప్పుడు నాపై ఉన్న దేవుని ప్రణాళిక నాకు అర్థంకాలేదు. నేనాయన పరిచర్య నేడీవిధంగా జరిగిస్తానన్న ఆయన నమ్మకమేమో మరి! ఆనాడు నన్ను నమ్మిన దేవునికి స్తోత్రం. ఆ నమ్మకాన్ని నిలబెట్టుకొనుటకు నా కడవరకు శ్రమిస్తాను. అందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే నాకాధారం. తండ్రియైన దేవుడు కుమారుడైన యేసుక్రీస్తు వారే మా రక్షకులు, పోషకులు. మన ప్రభువైన యేసుక్రీస్తు వారే మమ్మల్ని తండ్రియైన దేవుని చెంతకు తొట్రిల్ల కుండా నడిపే మార్గదర్శకులు. అందుకు సాదృశ్యంగా... ఓ సామాన్య ఆర్టిస్ట్ స్థాయి నుండి దేవుని వాక్యంలోనున్న అసామాన్య విషయాలను లోకానికి తెలిపే వానిగా నన్ను మార్చారు. నన్నే కాదుగాని నా కుటుంబాన్ని ఓ మంచి సాక్షులుగా మలచారు. దేవుని పని మనం చేస్తే మన పనులు దేవుడు చేస్తాడన్న నా మాటలను ఆయన నా కుటుంబం యెడల రూఢి పర్చారు. మా కుటుంబానికి సాక్ష్యాన్నిస్తూ బలపరచి, స్థిరపరచి, ఘనపరుస్తున్న తండ్రియైన దేవునికి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తున్నాము - ఆమెన్

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

గమనిక : మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలని గమనించగలరు.

★ గుర్తున్న వచానాలు పరిశుద్ధ గ్రంథమైన బైబిల్లోవి.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.

సం॥ చందా రూ. 200/-లు. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు ఉచితం! చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. పాఠకులిది గమనించి సహకరించగలరు. -ఎడిటర్. సంప్రదించండి : 9490266640, 9346960601.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం 66

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతి అంతయు దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమే అని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం " శీర్షిక ముఖ్యోద్దేశము.



- వై.ఎల్. రవిరాజు

## ★ గర్భవాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే... నా తల్లి నన్ను కన్నది మొదలుకొని నా దేవుడవు నీవే

★ గర్భమునుండి నన్ను తీసినవాడవు నీవే గదా నేను నా తల్లియొద్ద స్తన్యపానము చేయుచుంటిగా నీవే గదా నాకు నమ్మిక పుట్టించాలని. గర్భ వాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే... నా తల్లి నన్ను కన్నది మొదలుకొని నా దేవుడవు నీవే.

దేవుడు ప్రణాళికలో ప్రాముఖమైనది గర్భంలోని శిశువును భూమిమీదకు తీసుకొని రావటం, ఆ తర్వాత ఆ శిశువు ఎదిగి, దేవునిలో జీవించి తిరిగి తన చెంతకు చేరడం. కాబట్టి శిశువు ఈ లోకంలోకి వచ్చాక ఆ శిశువు దేవునికోసం తన జీవితకాలం పనిచేసి, తిరిగి దేవుని యొద్దకు చేరేందుకు



శిక్షణనిచ్చేది దేవుని వాక్యమేనన్నది క్రైస్తవులమైన మనకు తెలుసు. అందుకు అనుగుణంగానే మన ఆలోచనలు సాగాలి. ఆచరణలు ఉండాలి. మనం సామాన్యంగా ఆలోచించే ప్రతి విషయం వెనుక దేవుని దివ్యమైన ప్రణాళిక ఉందని ఎరగాలి. పెళ్ళికాగానే సంవత్సరం సంవత్సరన్నరలో పండంటి బిడ్డను తెచ్చి ఇవ్వాలని అందరూ కోరుట సహజం. సాధారణంగా అందరి జీవితాల్లో జరిగేదిదే! కాని ఆ పని వెనుక ఎంత ఎక్కువ ప్రణాళిక ఉందో ఆ మాట అన్న వాళ్లకేగాని, విన్నవాళ్లకేగాని తెలియదు. దేవునికి మాత్రమే తెలుసు.

తల్లి గర్భం ధరించినది మొదలకొని బయటకు వచ్చేవరకు ఎంత పని ఉందో మనం అర్థం చేసుకోవాలన్నదే మొదట్లో ఇవ్వబడిన దేవుని వాక్య సారాంశం.

దేవుని కోసం దావీదు ఇలా అన్నారని దేవుడు వ్రాయించారు.

**★ గర్భవాసినైనది మొదలుకొని నాకు ఆధారము నీవే.**

అంటే తల్లి గర్భంలో ప్రవేశించినప్పటినుండి మనుష్యులందరికి ఆయనే ఆధారం. అందువలన పుట్టిన బిడ్డలందరూ దేవుడుని దృష్టిలో సమానులే. ఆయనకు ఎటువంటి బేధం లేదు. పక్షపాతం అసలే లేదు. మనుష్యుల్లోనే అనేక బేధాలు,పక్షపాతాలు. తద్వారా మతపరంగా, కులపరంగా వేరైపోవుట చూస్తున్నాం. దేవుడు క్రైస్తవులకే తండ్రియైన దేవుడు కాదు. ఆయన అందరి తండ్రి. అందుకు నిదర్శనంగా మోషేచే వ్రాయబడిన దేవుని వాక్యం.

**★ సమస్త శరీరాత్మలకు దేవుడవైన దేవా.....**

మనుష్యుల్లో అనేకులను, అందులో కొందరిని అనగా మనలాంటి వారిని ఏర్పాటు చేసుకొని మన ద్వారా అందరిని (దేవుడంటే తెలియని వారని) దేవునిలోకి తీసుకుని రావాలని దేవుడు కోరుకుంటున్నారు.

వచ్చే సంచికలో...

గమనిక: మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి గమనించగలరు.

★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం! పాఠకులిది గమనించగలరు. అందుకై తదుపరి సంచికలు ఫాలో అవ్వండి.

# క్రైస్తవనాడు యెడల దేవుడు చేసిన కార్యాలు - ఎడిటర్

ఆగష్టు నెల ప్రత్యేక సంచిక వరకు వరుసగా వివరించబడతాయి. దేవుడు మాకిచ్చిన మా కుటుంబ సాక్ష్యాన్ని కడవరకు నిలబెట్టుకొనేందుకు ప్రయత్నిస్తాం. అందుకు సహాయకులు ప్రభువైన యేసుక్రీస్తే. పాఠకులు తమ కుటుంబ ప్రార్థనల్లో క్రైస్తవనాడును గుర్తుంచుకోమనవి. క్రైస్తవనాడు పక్షపాతం లేని పక్షపత్రికన్న విషయం ఇప్పటికే నిరూపణ అయింది. యేసుక్రీస్తు బోధకొరకు మాత్రమే క్రైస్తవనాడు ఎవరినైనా విభేదిస్తుంది. వ్యక్తిగత విమర్శలు క్రైస్తవనాడు సాధారణంగా చేయుటకు ఇష్టపడదు. దేవునిలో సాక్ష్యం, కుటుంబ సాక్ష్యం, అడ్రసే లేని వారి కువిమర్శలను క్రైస్తవనాడు పట్టించుకోదు. ఎందుకంటే క్రైస్తవనాడుకు ప్రభుత్వ, పాఠకుల గుర్తింపు, మా కుటుంబానికి ఓ అడ్రసు, సాక్ష్యం ఉన్నాయి. ఇక దేవుని జ్ఞానమంటారా... నాకు, మా పెద్దబ్బాయికి దేవుడిచ్చిన తలంపులు క్రైస్తవనాడులో రచనలుగా ఇప్పటికే అనేకం ప్రచురించబడ్డాయి. అవి దేవుని దయ వలన రాష్ట్రాలు దాటాయి. ఎన్నో దైవాత్మ సంబంధిత విషయాలను ఆయా రచనలు బయల్పరిచాయి. తద్వారా మమ్మభిమానించే అనేక మంది మా కొరకు ప్రార్థిస్తున్నారు. యేసుక్రీస్తు సువార్త పరిచర్యలో భాగంగా అనేక సార్లు అనేక మంది మీటింగుల వివరాలను ప్రచురిస్తున్నాం. అవి ప్రచురించినట్లు ఆయా మీటింగులు ఏర్పాటు చేసిన వారికే ఒక్కోసారి తెలియదు. మేము వారికి తెలియజేయట్లేదు. ఎందుకంటే మేము ఆ ప్రకటనలను డబ్బుకొరకు వేయుటలేదు. అవి చదివిన అనేకులు ఆయా మీటింగులకు వెళ్లి బలపడాలని మా ఆశ. ఆయా ప్రకటనలను క్రైస్తవనాడు పేపర్లో మీటింగులు ఏర్పాటు చేసినవారు చూచి ఎన్నో సార్లు మమ్మల్ని అభినందించి మా కొరకు ప్రార్థిస్తున్నామని చెప్పారు. దేవుని దయతో పాటు అట్టి వారి ప్రార్థనలూ మాకెంతో బలాన్ని ఇస్తున్నాయి. క్రీస్తులో మా జీవితాలు తెరచిన పుస్తకాలు. ఎప్పుడైన ఎవరైనా 'వచ్చి చూడుడి'. ఇలా అనగలిగిన సత్తా క్రైస్తవులకు ఉండాలి. అట్టి వారే క్రైస్తవులనబడుదురు. మేము క్రైస్తవులమైన ఐదు సంవత్సరాల తర్వాత సువార్తలో మా ప్రయాణం మొదలైంది. క్రీస్తులో ఇదీ మా జీవితమని నిర్భయంగా కుటుంబం యావత్తూ చెప్పుకోగల స్థితినిచ్చిన .'దేవునికి స్తోత్రం'.

# వాక్యమా? లౌక్యమా? & బ్రదర్ అంటే...! ①



**★ నా వాక్కు ఎవనికుండునో వాడు 'సత్యమును' బట్టి నా మాట చెప్పవలెను; 'ధాన్యముతో' 'చెత్తకు' ఏమి సంబంధము?**

ఏప్రిల్ మొదటి సంచికలో 'ఒకప్పటి' బ్రదర్ పి. సతీష్ కుమార్‌ను గురించి ఇచ్చిన 'రెవ.డా.బ్రదర్. పి. సతీష్ కుమార్' దానికి ట్యాగ్‌లైన్‌గా ఈ 'బిరుదులు వింతగా కన్పడుట్లేదూ!' అన్న ముందస్తు సమాచారంపై చాలామంది తమ స్పందనను ఫోన్లద్వారా తెలిపారు. ఆ స్పందనల్లో కొందరు అలా ఎందుకు వ్రాసారో... లేక వ్రాయాల్సొచ్చిందో వివరిస్తే బాగుంటుందన్నారు. వివరణ ఇస్తామనే మేం చెప్పాం. క్రైస్తవనాడు అలాంటి అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందంటే దాన్నిక్కారణం తప్పక ఉంటుందన్నది పాఠకుల్లో అత్యధిక శాతం వారి నమ్మకం. సంస్థలపైనైనా, వ్యక్తులపైనైనా క్రైస్తవనాడు అటువంటి అడ్వర్టైజ్‌మెంట్ ఇచ్చిందంటే అక్కడ లేఖనాలను గౌరవించక పోవడమన్నది క్రైస్తవనాడుకు కన్పడినట్లే. క్రిందటేడాది కూడా బ్రదర్ పి.సతీష్ కుమార్‌ను గురించి విశాఖపట్టణంలో జరిగిన మీటింగుల సందర్భాన్ని బట్టి ప్రశ్నించాం. క్రైస్తవనాడు దృష్టి తమ పై పడిందన్న ఉద్దేశ్యంతోనైనా దేవుని వాక్యానికే వారు ప్రాముఖ్యత ఇస్తారని, ఇవ్వాలని మా అభిప్రాయం. తద్వారా మార్పు కన్పరిస్తే వారిని బట్టి క్రైస్తవనాడు దేవునికి స్తుతులు చెల్లిస్తుంది. అక్కడతో క్రైస్తవనాడు మరి ఆ విషయం పట్టించుకోదు.దేవుని కంటే హెచ్చించుకొని కొందరు, లోకాన్ని పొగడుతూ లోకస్థులను దేవుని కంటే ఎక్కువగా ఘనపరిచిన అనేకులు సేవలో చతికిలబడిపోయారు. ఇది మనకు తెలిసిందే. అందుకే బలంగా వాడబడుతున్న వారు తొట్రిల్లకూడదని క్రైస్తవనాడు ముందస్తు ప్రకటనలతో హెచ్చరిస్తుంది. క్రైస్తవనాడు ఉద్దేశ్యం అదే. అంతకు మించి మరో భావనగాని, దైవ వ్యతిరేకమైన ఆలోచనగాని క్రైస్తవనాడుకు ఉండదు. క్రైస్తవులందరూ దేవునిలో అనగా వాక్యంలో దినదినం తమ జీవితాలను సరిచేసుకొంటూ ఎదగాలి. ఇది దేవుని చిత్తం. లేఖన సత్యం. క్రైస్తవనాడు కూడా అందుకు భిన్నమేమీ కాదు. క్రైస్తవనాడులో దేవుడు మాకిచ్చిన... ఇస్తున్న... జ్ఞానాన్ని బట్టి కొన్ని స్వశీర్షికలు వ్రాస్తున్నాం. అందు నేను వ్రాసినవి, మా పెద్దబాబు వై.యల్. రవిరాజు వ్రాసినవీ ఉంటున్నాయి. అందు మీకేమైనా లేఖన వ్యతిరేకంగా కన్పిస్తే మమ్మల్ని ఉత్తరాల ద్వారా ప్రశ్నించొచ్చు. మీ వివరణలు లేఖనానుకూలంగా ఇవ్వొచ్చు. దేవునిలో దినదినం క్రమక్రమంగా ఎదగాలన్నదే మా ఆకాంక్ష. ఇక వివరణలో కెళ్దామా మరి! ఒకప్పుడు బ్రదర్ పి. సతీష్‌కుమార్ గానే క్రైస్తవులకు ఆయన చిరపరిచితులు. ఆ విధంగానే ఆయన సేవలో బోధకునిగా ఎదిగారు. అనేకమంది ఆయన బోధలు వినేందుకు కూడుతున్నారు. కాబట్టి దేవుడిచ్చిన ప్రతీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొవాలి. దేవుని వాక్యంలో వచ్చిన వారందరినీ ఎదిగేట్లు చేయాలి. తద్వారా బోధలు విన్నవారందరూ క్రీస్తు శిష్యులవాలి. ఇది లేఖనాల్లో కన్పడే సత్యం. బోధకులందరూ దీన్ని తప్పక పాటించాలి. అది గ్రహింపని వారెవరైనా, లోకంలో వారెంతో గొప్పగా గుర్తింపబడుతున్నా... దేవుని దృష్టిలో దుర్బోధకులే సుమా! వాక్యం బోధిస్తారని క్రైస్తవులు కూడుకొంటే... అక్కడ వాక్యానికి బదులు 'లౌక్యం' బోధించుటెంతవరకు సమంజసమని? ఆలోచించాలి. ఈ విషయంలో రెవ.డా.బ్రదర్. పి. సతీష్‌కుమార్ కూడా ఓ భాగమైనందుకు ఆంధ్రాలో వాక్యప్రేమికులెందరో తమ బాధను వ్యక్తపరుస్తున్నారు.

(వచ్చే సంచికలో)

## 1. ఇది నిజం కాదా?!
## 2. పైకి స్వస్థతావరం గల భక్తులు?!
## 3. పిచ్చిమాటలే భాషలా? గెంతులే పరిశుద్ధాత్మకు సాదృశ్యాలా?

గత సంచికలో వచ్చిన పై ఆర్టికల్స్ ప్రకటనపై అనేకులు తమ స్పందనను కన్పరచారు. బైబిల్లోగల అనేక మర్మగర్భ విషయాలను ఇప్పటికే ఎన్నో బయల్పరిచిన క్రైస్తవనాడు పై విషయాలపై తమ వివరణను వ్యక్త పరుచుటలో మరిన్ని క్రొత్త విషయాలు బయటకు వస్తాయని భావించారు. తద్వారా వాక్యాసక్తిగలవారు మరింత బలపడగలరని భావించారు. దేవుని జ్ఞానంలో అనూహ్యామైన సంగతులెన్నో ఆలవోకగా వివరిస్తున్న నన్ను అభినందిస్తూ ఎందరో ఫోన్లు చేసారు. అయితే ఈ విషయం కొన్ని డినామినేషన్లవారికి బాధ కలిగించొచ్చని కూడా తమ అభిప్రాయాన్ని తెలిపారు. ఎవరైనా సరే బైబిల్లో ఉన్న దేవుని ఉద్దేశ్యాలకు అనుగుణంగానే మారాలి. తమ ఆలోచనలకు అనుగుణంగా బైబిల్ వాక్యాలను వాడుకొనుట తగదని చెప్పారు. ఆయా సిద్ధాంతాలను అనుసరించువారు క్రైస్తవనాడులో వచ్చిన వివరణల్లో ఏవైనా తేడాలుంటే అవి తెలియజేస్తూ వారి వివరణలు పంపొచ్చు. నిరభ్యంతరంగా ప్రచురిస్తాం. ఏది సత్యమో ఏది అసత్యమో తేటతెల్లమై క్రైస్తవనాడు పాఠకులు మరింత బలపడగలరని మా నమ్మకం.


తప్పని తెలిసిన తరువాత దాన్ని విడిచి మున్ముందుకు సాగేవారే క్రైస్తవులు! మీరేమంటారు? -బ్రదర్ వైకెయార్




**గ్రేటర్ క్రిస్టియన్ యునైటెడ్ రైట్స్ ఫోరమ్ సారధ్యంలో నిష్కల్మషంగా సామాజిక సేవలందిస్తున్న ప్రతిభ గల వారికి**

# మదర్ థెరిస్సా అవార్డు - 2009

ప్రధానోత్సవ వేడుక



ముఖ్య అతిధులు :

శ్రీమతి **సబితా ఇంద్రా రెడ్డి** గారు
(హోం మినిస్టర్)

శ్రీమతి **బి.కార్తీక రెడ్డి** గారు
(హైద్రాబాద్ మేయర్)

**గౌ॥ శ్రీ కొణిజేటి రోశయ్య గారు**
**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి**

ఆహ్వానించువారు:



సంస్థ అధ్యక్షులు
**గుండం నందు** గారు


క్రైస్తవులకు ప్రత్యేక ఆహ్వానం

కార్యక్రమం
దిగ్విజయమైయ్యేట్లు
ప్రార్థించండి!

తేది : 29 మే 2010
స్థలం : ఆర్.టి.సి. కళాభవనం ఆడిటోరియం, హైద్రాబాద్
సమయం : సా॥ 6 గం॥లకు

# చాకిరేవు

-ఎడిటర్




★ సిగ్గుపడక 'రాజులయెదుట' 'నీ శాసనములను' గూర్చి నేను మాటలాడెదను.

ప్రభువు నందు ప్రియులకు!

ఇప్పటి దినాల్లో అనేకులు కేవలం తమ తమ జీవితాలు 'లోకంలో' ఆనందంగా గడుపుటకు అవసరమయ్యే వాటి కొరకే ప్రార్థిస్తున్నట్లు చూస్తుంటాం! ప్రార్థన అందరూ చేయాల్సిందే. ప్రార్థనను గూర్చి క్రైస్తవలోకంలో ఒకమాట తరచూ వినబడుతుంది. అదేమంటే... ఒకరు ఇంకొకరని తమకై ప్రార్థించమని చెబితే దానికి అర్థం ఏదో ఒక విధంగా సహాయం చేయాలనట! ప్రార్థించమని అడుగుటంటే కేవలం సహాయం చేయమని అర్థించుటేనట! అదే నిజమైతే అటువంటి ఉద్దేశం గలవారి ఆశను దేవుడు తీరుస్తాడా? సహాయం పొందుట కొరకు ప్రార్థనను అడ్డుపెట్టుకోవచ్చా?

★ **సహోదరులారా మా కొరకు ప్రార్థన చేయుడి.**

అంటే సహకరించండని పరోక్షంగా చెప్పుటేనని క్రైస్తవలోకంలో అత్యధిక మిషనరీల భావన. సహకారం కోసం ప్రార్థనను అడ్డుపెట్టుకొన్నవారు ప్రార్థనాశక్తిని ఎరుగనివారే! ప్రార్థనంటే దేవునితో మాట్లాడుటని క్రైస్తవ పెద్దలెందరో చెప్తుంటారు.

*(వచ్చే సంచికలో...)*


## క్రైస్ట్ ది కింగ్ ఆఫ్ కింగ్స్ మినిస్ట్రీస్
## టు వరల్డ్స్ చిల్డ్రన్ హోమ్

CHRIST THE KING OF KINGS MINISTRIES

ఆవసోమవరం,( స్టీల్‌ప్లాంట్ -యలమంచిలి బై పాస్ రోడ్‌లో, పరవాడ - అచ్యుతాపురం మధ్యన)కొండకర్ల పోస్ట్, అచ్యుతాపురం మండలం, విశాఖ -531033

## కావలెను

1. వార్డెన్‌గా ఉండేందుకు (క్రైస్తవ దంపతులు)
2. పశువులను చూచుకొనేందుకు (దంపతులు)
3. గార్డెనింగ్ (పొలము) పనిచేయుటకు (దంపతులు)
4. ఇద్దరు వాచ్‌మెన్‌లు
5. కుకింగ్ (వంటపని) చేసేందుకు (దంపతులు)

(క్రైస్తవులకు ప్రాముఖ్యత)

<u>గమనిక:</u> మీ బయోడేటాలు చేరాల్సిన తేది : 8-6-2010

ఇంటర్వ్యూ తేది : 10-6-2010 ఉ॥ 10 గం॥లకు

<u>వివరాలకు</u> : పాస్టర్ ఎం. శుభాకర్

9866888311/9866888322


జంట నగరాల్లో విస్తరిస్తున్న

## బ్రదర్ మస్కుజాన్సన్ సేవలు


బ్రదర్ మస్కుజాన్సన్

జంట నగరాల్లో బ్రదర్ మస్కు జాన్సన్ క్రీస్తు పరిచర్యలు అనూహ్యారీతిన జరుపుతున్నారు. వృధ్ధులకు పెన్షన్లతోను, అనాధలను అనేక విధాలుగా ఆదుకొనుటలోను ముందుకు సాగుతున్నారు. పత్రికాపరిచర్యలోను బహు బలంగా ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు. జంట నగరాల్లో అనేక క్రైస్తవ పెద్దలకు, రాజకీయ నాయకులకు అందుబాటులో ఉంటూ అక్కర గల బీదలను అనేక విధాల ఆదుకొంటున్నారు. ఈ నెల 5వ తేదిన బీదలైన వృధ్ధురాళ్లకు సహకరించుటయే గాక వారికి చక్కని భోజనాలు ఏర్పాటు చేసారు. తర్వాత వారిండ్ల కు వెళ్లేందుకు ఆటోలను ఏర్పాటు చేయుట క్రైస్తవ నాడు కంట పడింది. మత బేధంలేని సేవలు, సహవాసాలు ఆయనకే చెల్లు అన్న సాక్ష్యం ఆయన గురించి విన్పడుతుంది. చూడాలి మరి, ఆయన సేవ ఎంత విస్తరిస్తుందో.




Rokkam Raju

## SHARON SERVICES

(REPUTED CHRISTIAN)

DESIGNERS & PRINTERS

HYDERABAD

CALL : 9247859435, 9705211609



*బైబిల్స్, క్రైస్తవ సాహిత్యాలు, పాటల/ప్రసంగాల సిడిలు, పుస్తకాలు కొరకు*

## Heaven Way Bible House

*డో.నెం. 8-11-25, లతా హాస్పిటల్‌కి వరుణ్ బజాజ్‌కి మధ్యన హెవెన్ వే రోడ్డు, పాత గాజువాక, విశాఖ -26*

*ఫోన్స్ : 0891-6645154, 9396235152*


*లోకోక్తి : ఈ రోజు చేయ్యాల్సిన పనిని రేపటికి వాయిదా వేసేవారు నిన్న కూడా అదే పని చేసి ఉంటారు.*



జీవితం నూతనపరచే

## క్రీస్తు దీవెన పండుగలు

ప్రతి నెల మొదటి ఆదివారం

సా॥ 6 గం॥లకు

**గురజాడ కళాక్షేత్రం**

సిరిపురం జం॥, విశాఖ-03

డా. పి. జె. స్టీఫెన్ పాల్

వివరాలకు :

9848227357 9393998941


### టిప్స్

❖ మరమరాలు కరకరలాడాలంటే గంట సేపు ఎండలో ఆరబెట్టి తీయాలి.

❖ కూలర్‌లో కొంచెం రోజ్‌వాటర్ కలిపితే గదంతా సువాసనాభరితమవుతుంది.

❖ వంట చేసేటపుడు చేతులపై నూనె చిందడం సహజం. అలాంటప్పుడు ఆ ప్రాంతంలో తేనె రాస్తే మంట తుగ్గుతుంది.

❖ దోమలు లోపలికి రాకుండా ఉండాలంటే కిటికీ దగ్గర వెల్లుల్లి రెక్కలను ఉంచితే చాలు


శిక్షణ పొందండి ! శిష్యులనుగా చేయండి!!

## మరనాత వేద పాఠశాల - విశాఖ

మరనాత విశ్వాస సమాజపు పరిచర్య



దైవజనులు
శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారు

'దైవసేవ-దేశసేవ తత్పరులైన యువతకు అద్భుత అవకాశం'

'వారు..వినని వానిని ఎట్లు విశ్వసించుదురు?
ప్రకటించువాడు లేకుండ వారెట్లు విందురు?'
రోమా 10:14

జన్మ, కర్మ పాప బంధితులు, బానిసలైన మానవాళికి యేసుక్రీస్తు యొక్క అవతారంలో విముక్తి లభ్యమైనది. ఈ గొప్ప సువార్తను ప్రజలు విశ్వసించి, పాప విమోచన, ఆత్మ రక్షణ పొందాలంటే ఈ శుభవార్తను తెలుగునాట చాటించే వారుండాలి. అందుకు సుశిక్షితులైన యువత కావాలి! లేవాలి!!

ఇటువంటి దైవసేవ చేయాలనే ఆశ, దేవుడు పిలిచాడనే నిశ్చయత మరియు ఆయన పనిపట్ల సమర్పణ గలవారికి వాక్య, సేవా తర్ఫీదు నివ్వాలనే దర్శనంతో 'మరనాత వేద పాఠశాల' 25 సంవత్సరాల క్రితం దైవదాసులు శ్రీ గుళ్ళపల్లి మోజెస్ చౌదరి గారిచే స్థాపించబడింది.

**నిర్వహించు కోర్సు :** 1) Diploma in Biblical Studies (D.B.S) రెండు సంవత్సరములు (4సెమిస్టర్లు)
2) Bachelor of Theology (B.Th) మూడు సంవత్సరములు (6సెమిస్టర్లు)

**అర్హతలు :-** రక్షణానుభవము, సేవార్థమైన దేవుని పిలుపు, సమర్పణ, 18సం॥ పైన వయస్సు గలవారు


వాక్యతర్ఫీదు పొందనాసక్తి గలవారు అప్లికేషన్ నిమిత్తము రూ. 50/- లు పంపి, పొంది, పూర్తిచేసి వెంటనే పంపించవలెను.

**భోజనము, వసతి :** ఉచితం; **బోధనా భాష :** తెలుగు

స్త్రీలకు ప్రత్యేక వసతి

**ప్రత్యేకతలు**
విద్యార్హతలు, వాక్యపరిజ్ఞానము, స్వదేశి, విదేశీ సేవానుభవం కల్గిన అధ్యాపకబృందం, వ్యక్తిగతశ్రద్ధ, క్రమశిక్షణ, సిద్ధాంత, ఆచరణాత్మక సబ్జక్టుల సమన్వయము

ఏప్రియల్ 12 నుండి మే 21 వరకు 6 వారముల పాటు వేసవి తరగతులు కూడా నిర్వహించబడును.



అప్లికేషన్ చేరవలసిన ఆఖరు తేది :
2010 జూన్ 10



వివరములకు :
రెవ. **శిరిపురపు సైలస్ ప్రకాష్** M.Com., M.Div. (U.S.A), డైరెక్టర్
మరనాత వేద పాఠశాల, ఎ.ఎస్.ఆర్. నగర్, సీతమ్మధార, విశాఖపట్నం-530013
సెల్ : 9848124651, 9949277334, 0891 - 2793296, 2504847


మనము నెమ్మదిగాను, సుఖముగాను బ్రతుక నిమిత్తము మనుష్యులందరికొరకును, రాజుల కొరకును, అధికారుల కొరకును ప్రార్థనలు చేయవలెనని హెచ్చరించుచున్నాను. 1తిమోతి 2:1-2

## ప్రపంచ ప్రార్థనా దినం

(పెంతెకోస్తు పండుగ దినం)

**23 మే, 2010 (ఆదివారము)**

ఆర్.కె.బీచ్ దగ్గర

సాయంత్రం గం॥ 6:00 ల నుండి గం॥ 9:00 లవరకు



గాజువాక, పెందుర్తి, మధురవాడ, గోపాలపట్నం, ఆరిలోవ, స్టీల్‌ప్లాంట్ మరియు కొత్తవలస ఈ స్థలములలో కూడా ప్రార్థన నిర్వహించబడును

| స్టేట్ కో- ఆర్డినేటర్ | సిటీ కో- ఆర్డినేటర్ |
|---|---|
| రెవ.డా.ఎమ్.ఎ.పాల్ | రెవ.డా.ఎన్. కృపారావు |


సత్య **స్నేహ మ్యారేజి బ్యూరో**



ఎస్.ఎఫ్.ఎ. 1-223, ఎస్.ఆర్.ఎమ్.టి.
ఎదురుగా, ఆటోనగర్, బి.హెచ్.పి.వి.,
విశాఖపట్నం -12
email : satyanarayana.ndv@gmail.com



ఫోన్స్ : 9948810378 9493417868


### టిప్స్

❖ దుస్తులపై లిప్‌స్టిక్ మరక తొలగాలంటే... దానిపై వ్యాజలీన్ రుద్ది కాసేపటి తరువాత ఉతకాలి.

❖ కొంచెం గడ్డకట్టినట్లు అయిన షూ పాలిష్ తిరిగి మెత్తగా మారాలంటే.. ఒక చుక్క స్పిరిట్ వేస్తే సరి.

❖ పనసపండు తొనలు తీసే ముందు చేతులకు నూనె రాసుకుంటే జిగురు అంటు కోదు.


**Shalom Leather Works & SOUND SYSTEMS**

● COLLEGE BAGS ● SCHOOL BAGS
●TRAVEL BAGS ● LAPTOP BAGS
● CONFERENCE BAGS
● EXECUTIVE BAGS
● BIBLE COVER ● PASTOR BAGS
● COMPLIMENTARY BAGS

*WE MANUFACTURE ALL KINDS OF BAGS*

**M.TIMOTHY**,
PLOT NO: 6 BEHIND SBH, P.M.PALEM, VSP -530041
PH:9885953227

Nanajee CELL : 9885606097

NEW 0866-6626649 COLOURS DIGITAL SIGNS

Flex Banners Front light flex Back light flex Vinyl Publicity boards

Specialist in
Publicity Balloons Funny Costumer Inflatables

27-18-92, Ganesh Complex, 1st Floor, Congress Office Road, Near Hotel Nataraj Complex, Governorpet, Vijayawada- 520002. E-Mail : nanaji_ads@Yahoo.co.in



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్భోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# మందిరం

*ప్రియులారా!*

బైబిలు నందు దేవుడు మనకై ప్రేమతో వ్రాయించిన వచనాలు చూస్తే తండ్రియైన దేవుడు తనకై తాను మందిరం కట్టమని ఎక్కడా ఎవరికి చెప్పినట్టు ఎటువంటి ఆధారము కానరాదు.

ఆలాగైతే అప్పటినుండి ఇప్పటి వరకు నిర్మించబడుతూ దేవాలయాలుగా పిలవబడుతున్న మందిరాలు ఎందుకు నిర్మించ బడుతున్నాయి? ఆలోచించాలి. వాటిని గూర్చి ప్రభువు మాటలు చూద్దాం.

**★ నా మందిరము ప్రార్థనా మందిర మనబడును**

పై వాక్యంలో ఆయన మందిరము ప్రార్థన మందిరము అనబడును.... అని చెప్పిన దేవుడు.

**★ నా మందిరం సమస్తమైన అన్యజనులకు ప్రార్థన మందిరమనబడును.**

పై మాటను బట్టి చూస్తే ఆయన మందిరము "సమస్త అన్యజనులకు" ప్రార్థనామందిరమని గ్రహించాలి.

ప్రియులారా! దేవుడు బైబిలు చదువుటకు, గ్రహించుటకు మనకు సులువైన మార్గం బైబిలు నందే తెలియజేసాడు. అదెలాగో చూద్దాం....

**★ కొంత ఇచ్చట, కొంత అచ్చట యెహోవా వాక్యము '<u>మీకు</u>' వచ్చును**

బైబిలు నందు దేవుడు '<u>మనకు</u>' చెప్పాలనుకున్న మాట కొంత ఇచ్చట, కొంత అచ్చట వ్రాయించారు. పై వాక్యాన్ని మనం "పరిశీలిస్తే" యెహోవా "వాక్యం" అని ఉంది "వాక్యములు" అని లేదు. కాబట్టి దేవుడు చెప్పాలనుకునేది ఏదైనా దాని పూర్తి వివరణ కొంత ఒకచోట, మరికొంత ఇంకొకచోట బైబిలు నందు ఉంటుంది. అవి వెదికి, కూర్చి ఒక వరుస క్రమంలో చదివితేనే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలను ఆయా వివరణలపై మనం గ్రహించగలం. ఇది తెలియకే మనలో అనేకులు ఎక్కడో, ఏదో ఒక వచనం చదివి అదేనిజమనుకొని పోరబడుచున్నారు. ఎదుటి వారు వేసిన ప్రశ్నలకు జవాబులు చెప్పలేక తడబడుచున్నారు.

ఏదైనా ఒక పుస్తకం చదువుతున్నపుడు దానికి రచయిత "ముందుమాట" లేక "రచయిత ఉద్దేశం" అని ఉంటాయి. వాటిని బట్టి ఆ పుస్తకాలు చదివి గ్రహించుటకు అవకాశం ఎక్కువ. మరి బైబిలుకు అటావంటివేవీ లేవు. బైబిలు పరిశుద్ధాత్మ దేవుని నడిపింపుచే అనేకులు వ్రాసారు. ఎవరికైనా బైబిల్లో గల "దేవుని ఉద్దేశం" అర్థమవ్వాలంటే అందుకు పరిశుద్ధాత్మ తోడు తప్పనిసరి. ప్రార్థన పరిశుద్ధాత్మ నడిపింపు లేనిదే బైబిల్లో గల దేవుని ఉద్ధేశ్యాలు లేఖనాల్లో గల మర్మాలు అర్థంకావన్నది నిర్వివాదాంశం.

*వచ్చే సంచికలో...*

యెహోవా మిమ్మును మీ పిల్లలను వృద్ధిపొందించును . కీ 115:14

క్రైస్తవనాడు కుటుంబానికి శుభాకాంక్షలు



ఎ. ప్రేమ్‌కుమార్, శివలక్ష్మి (కుమార్తె & అల్లుడు), స్వర్ణరాజ్‌పాల్ (మనుమడు), ఎడిటర్ దంపతులు, ధనరాజ్, వై.ఎల్. రవిరాజ్ (కుమారులు)

గౌరవనీయులు, ప్రియమిత్రులు, క్రీస్తును కేంద్రముగా గురిగా కలిగి క్రైస్తవనాడు పరిచర్యలను ప్రభువు కృపతో కొనసాగించుచున్న క్రైస్తవనాడు ఎడిటర్ వై. కనకరాజు గారు మరియు వారి సతీమణి గార్కి వివాహము జరిగి 26 సంవత్సరాలు గతించి 27లో ప్రవేశించిన శుభవేళ మరియు క్రీస్తులో 11 పూర్తి చేసుకొని 12వ వసంతంలో ప్రవేశించిన సందర్భముగా క్రైస్తవనాడు కుటుంబ సభ్యులుగా ఇవియే మా హృదయపూర్వక శుభాకాంక్షలు.



పాస్టర్ జె. స్టీవెన్
& జీసస్ గ్రేస్ సంఘ సభ్యులు
ఆరిలోవ, విశాఖ -40

క్రిస్టియన్ - ముస్లిం సోదరుల అవగాహన సదస్సు

వక్తలు : పాస్టర్ జి. దేవదానం గారు (విశాఖ) & మహమ్మద్ అమీన్ గారు (విజయవాడ)

అంశం : యేసుక్రీస్తు సామాన్య మానవుడా? లేక దేవునితో సమానుడా?
(బైబిలు, ఖురాన్ గ్రంథాల వెలుగులో)

తేది : 6-6-2010 (ఆదివారం) సా॥ 6 గం॥ల నుండి
స్థలం : తోటగరువు హైస్కూల్ గ్రౌండ్స్, ఆరిలోవ, విశాఖ -40

వివరాలకు : 9848709352
9908405514, 9440973680

# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



❖ ఇటలీలో క్రైస్తవులు ఉపవాస దినాలు ప్రారంభమయ్యే ఆ రోజు ఒకరిపై ఒకరు నారింజ పండ్లను విసరుకుంటూ ఉత్సవం జరుపుకుంటారు. దీనిని 'ఆరెంజ్ ఫెస్టివల్‌గా జరుపుటకుంటారు.


❖ 1986 నుంచి జరుగుతున్న ఒలింపిక్స్‌లో అన్ని క్రీడవిభాగాల్లోనూ పాల్గొంటున్న దేశాలు కేవలం రెండే. ఒకటి గ్రీసు, రెండవది ఆస్ట్రేలియా




❖ గోల్ఫ్ బాల్‌పై 336 చిన్న చిన్న గుంటలు ఉంటాయి.



❖ 'ద మ్యాట్రిక్స్ రీలోడెడ్' సినిమాలో కేవలం పదిహేను నిమిషాలుండే ఓ ఫైటింగ్ సీనుకోసం ఎనిమిది కోట్లు ఖర్చు చేశారు.



❖ అమెరికా పదిహేడవ అధ్యక్షుడు ఆండ్రూ జాన్సన్. ఈయన తనపదిహేడేవ ఏట స్కూలు కెళ్లాడు.



❖ డాల్ఫిన్స్ నిద్రపోయి కూడా ఈదగలవు.

❖ ఒక గ్రాము మట్టిలో సుమారు రెండు కోట్ల బ్యాక్టీరియాలు ఉంటాయి.

❖ టీ తయారు చేయటం అనుకోకుండా జరిగింది. 1908లో థామస్ మలీవర్ తాను తాగటానికి నీళ్ల కాస్తుంటే అందులో టీ ఆకులు పడ్డాయి. చాలా సేపటికి చూసిన థామస్ వాటిని తీసేసి నీళ్లు తాగాడు. ఆ నీళ్ల రుచి ఆయనకు బాగా నచ్చింది. ఆ రుచికి కారణం అందులోపడిన ఆకులేనని అర్థమయ్యి అప్పట్నుంచి టీ తయారుచేయటం ప్రారంభించారు.



RNI APTEL / 2006 / 17980

★ ధనము హెచ్చినను దాని లక్ష్యపెట్టకుడి



## వినుట వలన విశ్వాసము కలుగును రోమా 10:17

**షేక్ బాషా** అని పిలువబడే మాంత్రికుడు 7వ యేట ఇల్లు విడిచి దుష్ట శక్తుల ప్రభావానికి లోనై వాటిని అభ్యసించి, కరడుగా జీవించి, మంత్ర, తంత్ర విద్యలలో మునిగి తేలినవాడు. మారేపల్లి గ్రామానికి విచ్చేస్తున్నాడు. ఆయనను గురించి మీరు మరి ఎక్కువగా తెలుసుకోవాలనుకుంటే.....

*ఈ క్రింది వివరాలు పరిశీలించండి.*
*మీరు కలవవలసిన చిరునామా:*

స్థలం : **యేసుక్రీస్తుతో ప్రార్థన సహవాస మందిరం** మారేపల్లి గ్రామం, దేవరాపల్లి మండలం, విశాఖపట్నం జిల్లా.

**తేది : 30-05-2010**

సమయం : సాయంత్రం గం॥ 6-00ల నుండి రాత్రి గం॥ 10-00ల వరకు

**వివరాలకు సంప్రదించండి**
**సెల్ : 98856 58246**

---

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు కలిమి కన్న ప్రేమ మిన్న

కాల పరిభ్రమణంలో ప్రాపంచిక జీవిత విలువలు పరిపరి విధాల పరిణామం చెంది చిట్ట చివరకు నట్టబడిబజార్న పడి వికృతంగా విలయతాండవం చేస్తున్నాయి. దైవ ప్రసాదితమైన కలిమికి కొలువు చేస్తూ దైవాన్ని విస్మరిస్తున్నాడు నేటి మానవుడు. సంపన్నులకు విలువ, సంపన్న సాంఘిక వర్గాలకు విలువ, సంపన్న దేశాలకు విలువ. పేదల పట్ల మాత్రం పేలవంగా తేలిపోయే మొసలి కన్నీటిమాటల మూటలు, లేమి గలవారిని ప్రేమగా చూస్తే కలిమి కరిగిపోతుందని భయం.

యేసుక్రీస్తు జీవించిన రోజుల్లో ధనికుడైన యువకుడొకడు ఆయన్ని అడిగాడట; స్వామీ, స్వర్గానికి వెళ్ళాలంటే చేయవలసిన సత్కార్యాలేమిటని. దైవాజ్ఞలను పాటించమన్నాడాయన. ఏ ఆజ్ఞలు? యవకుడి ప్రశ్న. అందుకు యేసు జవాబు: నరహత్య చేయరాదు. వ్యభిచరించరాదు. దొంగతనం చేయరాదు. దొంగ సాక్ష్యం చెప్పరాదు. తల్లి దండ్రులను గౌరవించాలి. నిన్ను నువ్వు ప్రేమించుకున్నంతగా ఇతరులను ప్రేమించాలి. 'ఇవన్నీ చేస్తున్నాను, ఇంకా ఏమైనా'... ప్రేమించడమంటే ఏమిటో విప్పి చెప్పాడు: నీవు పరిపూర్ణ స్థాయి సాధించాలంటే, నీకున్న ఆస్తి అమ్మి బీదలకు పంచి, నీవు నన్ను వెంబడించు". కొండల బండలు క్రిందకు దొర్లగా, గుండెలు పిండిన రక్తస్రావం. చిన్నబుచ్చుకున్న చిన్నవాడు విచారంతో వెనుదిరిగాడు.

ఈ ఉదంతంలో యేసుక్రీస్తు బోధల సారాంశం సంపూర్ణంగా సాక్షాత్కరిస్తుంది. నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటావో నీ చుట్టూ ఉన్నవారిని అలా ప్రేమించు. స్వనీతిని, సంపదను కాదు, దైవాన్ని దైవాజ్ఞలను అనుసరించు. కలిమిని కాదు, దాన్ని కలిగించిన వాణ్ణి పూజించు. ఎన్నో ఇలాంటి ప్రబోధాలున్న గ్రంథం ఒకటుంది. యేసుక్రీస్తును గురించి తెలుసుకోవాలంటే మాకు వ్రాయండి. ఆయన జీవిత చరిత్ర ప్రబోధాలు, వాటిపై వ్యాఖ్యలు ఉన్న ఆ పుస్తకాన్ని ఉచితంగా పంపిస్తాం.


**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,*
*సీతమ్మధార, విశాఖపట్నం-13.*


ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

---

## జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సువార్త సభ



ప్రసంగిస్తున్న బ్రదర్ తాజుద్దీన్ మసీహ్



*విజయనగరం :* స్థానిక పార్కు రోడ్డు జంక్షన్‌లో బ్రదర్ ఎన్. గోపీకృష్ణ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సువార్త కూటమి జరిపారు. ఈయనెవరో కాదు బాల గాయని మాధురికి తండ్రి. గత క్రైస్తవనాడులో సువార్త బాల గాయని మాధురిని గురించి పాఠకులకు విధితమే. ప్రభువును నమ్మి తక్కువ సమయంలోనే సువార్తలో ప్రముఖ పాత్ర వహిస్తున్నారు బ్రదర్ ఎన్. గోపి కృష్ణ. తాను పనిచేస్తూ తమకు వచ్చినదాంట్లోనే కొంత క్రీస్తు పరిచర్య కోసం వాడుతున్నారు. ఈ కూటమిలో వాక్యం, సాక్ష్యమందించేందుకు బ్రదర్ తాజుద్దీన్ మసీహ్ ఆహ్వానించబడ్డారు. స్థానిక సిమ్స్ పాస్టర్ విక్టర్ ఐజక్ కార్యక్రమాన్ని ఆద్యంతం నడిపించారు. పాస్టర్ పిరిడి పాల్, ఒకప్పటి సిమ్స్ పాస్టర్ ఇప్పటి యేసుప్రేమాలయం కాపరి పాస్టర్ అలజంగి రవి దంపతులు తదితరులు అనేకులు పాల్గొని, తమ సంపూర్ణ సహకారం ఎల్లపుడు ఉంటుందని బ్రదర్ ఎన్ గోపికృష్ణకు తెలిపారు.రాబోవు దినాల్లో బ్రదర్ ఎన్. గోపీకృష్ణ దంపతులు సేవ ఓ క్రమంలో బలంగా చేయాలని ఆయా ప్రాంత క్రైస్తవులు ఆశిస్తు న్నారు. బహిరంగ సువార్త చేసే అలాంటి వారికి క్రైస్తవనాడు తన వంతు సహకారం అందించు టలో ముందుం టుందని క్రైస్తవనాడు పాఠకులకు తెలిసిందే.



బ్రదర్ ఎన్. గోపీకృష్ణ దంపతులు

*(వీరి పరిచర్యలను గురించిన సంపూర్ణ వివరాలు క్రైస్తవనాడు పాఠకులకు ప్రత్యేక సంచికలో ..)*

★ తమ ఆస్తియే ప్రాపకమని నమ్మి తమ ధన విస్తారతనుబట్టి పొగడుకొనువారికి నేనేల భయపడవలెను

*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, 3-178, 5th Lane, Adarsh Nagar, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Premasamajam Road, Dabagardens, Visakhapatnam - 20*